హైదరాబాద్ | ఆదివారం |
మార్చి | 3 | 2013
సాక్షి

## 'తోలుబొమ్మలాట'ను బతికించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ విక్కిహట్

బషీర్‌బాగ్, న్యూస్‌లైన్: భారతీయ సంప్రదాయ కళారూపాలు కనుమరుగవుతున్నాయన్నది వాస్తవం కాదని.. భారతీయులే వాటిని బతికించుకోలేక పోతున్నారని తోలుబొమ్మలాట కళారూపకంపై పరిశోధన చేస్తున్న డాక్టర్ విక్కిహట్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. భారతీయులకు మొదటి సంప్రదాయక కళారూపకం తోలు బొమ్మలాట అని.. దీనికి సుదీర్ఘ చరిత్రతో పాటు ప్రపంచంలోనే ప్రత్యేకత ఉందన్నారు. అలాంటి కళను రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లండన్‌లో తోలు బొమ్మలపై తాను తీసిన 'మ్యాజిక్ ఇన్ అవర్ హ్యాండ్స్' డాక్యుమెంటరీకి అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌లో మంచి గుర్తింపు వచ్చిందన్నారు. హైదరాబాద్‌కు చెందిన స్ఫూర్తి థియేటర్ ఫర్ ఎడ్యుకేషన్ పప్పెట్రీ సంస్థ సహకారంతో మరో డాక్యుమెంటరీని తీస్తున్నట్లు చెప్పారు. www.hartinneeia.com వెబ్‌సైట్ ద్వారా తమను సంప్రదించవచ్చని కోరారు.

**Sakshi March 3, 2013 Sunday Hyderabad**

## Preserve Puppetry

Ms. Vicky Hart expressed with heavy heart that at a Press meet at Press Club Basheerbagh, Indian Folk art forms are on the verge of extinction as Indians are not prepared to safeguard them. Puppetry originated in India and is a unique art form than personifies of all the other art forms into it. Such an art form that is in manacle shape needs preservation and reinforcement. In London her earlier documentary puppet film has got International recognition at International Film Festival. She is working on her second Puppetry documentary film "Magic in our Hands" in collaboration with Sphoorthi Theatre for Educational puppetry, Art & Craft, Hyderabad. More information about the same is available at www.hartinmedia.com